నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
ఆదివారం | డిసెంబర్ 10, 2023 | www.navatelangana.com

11 నుంచి యథావిధిగా ప్రజావాణి

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 11 నుండి యథావిధిగా నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశామని తెలిపారు. ప్రస్తుతం శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ఈ నెల 11 నుండి కలెక్టరెట్ లోని ప్రధాన సమావేశం మందిరంలో ఉదయం 10.30 గంటల నుండి ప్రజావాణి కార్యక్రమం తిరిగి యథావిధిగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ వినతులను అధికారులకు అందజేసి పరిష్కారం పొందవలసినదిగా కలెక్టర్ సూచించారు

కోర్టులో ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

నవతెలంగాణ-కామారెడ్డి



జడ్జికి మొక్క అందజేస్తున్న కలెక్టర్

కామారెడ్డి కోర్టులో ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌ను హైకోర్టు జడ్జి లక్ష్మీనారాయణ శనివారం ప్రారంభించారు. అంతకుముందు ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మ, కామారెడ్డి కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి మొక్కలను అందించారు. అనంతరం ఆయన కామారెడ్డి కోర్టులో ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభించారు. కోర్టులో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరో కొత్త కోర్టు మంజూరు అయినందున ఏర్పాటు కోసం గదులను పరిశీలించారు.





ప్రమాణస్వీకారం చేస్తున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మదన్‌మోహన్‌రావు

బస్సుల్లో రయ్‌రయ్..

- మహాలక్ష్మి పథకం ప్రారంభం..
- ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించిన మహిళలు
- ఇరు జిల్లాల్లో ప్రారంభించిన కలెక్టర్‌లు, కాంగ్రెస్ నాయకులు
- పథకం అమలు పట్ల హర్షం వ్యక్తం చేసిన మహిళలు



నిజామాబాద్‌లో ప్రారంభిస్తున్న కలెక్టర్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు..



కామారెడ్డిలో ప్రారంభించి బస్సులో ప్రయాణిస్తున్న కలెక్టర్, నాయకులు

నవతెలంగాణ-విలేకరులబృందం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలల్లో రెండు గ్యారెంటీలను శనివారం నుంచి ప్రారంభించింది. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద వైద్య చికిత్స ఖర్చు లిమిట్‌ను రూ.10 లక్షలకు పెంచగా.. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణాన్ని లాంఛనంగా ప్రారంభించింది. ఇరు జిల్లాల్లో కలెక్టర్‌లు, కాంగ్రెస్ నాయకులు కలిసి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. పలు బస్సులను అలంకరించి పువ్వులతో ముస్తాబు చేశారు. ఉచితంగా బస్సు ప్రయాణం కోసం మహిళలు ఆసక్తి కనబరిచారు. పథకం అమలు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

మహిళా సాధికారతకు తొలి అడుగు

కామారెడ్డి : కామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మహాలక్ష్మి పథకాన్ని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డు వెంట తీసుకెళ్లాలని సూచించారు. మహిళలకు రక్షణతో పాటు మహిళా సాధికారితను పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మహిళలు, విద్యార్థినిలు, ట్రాన్స్ జెండర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకో వాలని కోరారు. టిఎస్ఆర్టిసి పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ సర్వీసులో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందవచ్చని సూచించారు. కామారెడ్డి బస్టాండులో మహాలక్ష్మి పథకం కింద రెండు ఆర్టీసీ బస్సులలో మహిళలను ఎక్కించుకొని ఒకటి సదాశివ నగర్, మరొకటి తాడ్వాయి మండలం వరకు వెళ్లి తిరిగి కామారెడ్డి బస్టాండ్ కు రెండు బస్సులు వచ్చాయి. ఆర్ టి సి బస్సులో మహిళలతో పాటు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మ, ఆర్టీసీ డిఎం ఇంద్ర, అధికారులు ప్రయాణించారు. ప్రయాణ సమయంలో కలెక్టర్, ఎస్పీ లతోపాటు మహిళలకు జీరో టికెట్ను ఆర్టీసీ అధికారులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారిని వాణి, డిపిఎం సుధాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ పండ్ల రాజు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

నిజామాబాద్‌సిటీ : నిజామాబాద్‌లో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు మాట్లాడారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసి పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి వచ్చిందని అన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా మహిళలు, బాలికలు, యువతులు తెలంగాణ వ్యాప్తంగా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని, ట్రాన్స్ జెండర్లకు కూడా ఉచిత రవాణా వసతి వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆర్టీసీ ఆర్ఎం జాన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుదర్శనం, జిజిహెచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, నాయకులు మానాల మోహన్ రెడ్డి, తాహెర్ బిన్ హందాన్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ : జుక్కల్ మండలంలోని గ్రామాలలో ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడంతో మహిళల కళ్లలో అనందం కనిపించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్న మాటను నిలబెట్టుకున్నారని, మొదటగా ఎటువంటి చార్జీలు లేకుండా మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్‌లకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించారని కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేపట్టారు. ఉచిత బస్సు ప్రయాణంపై గ్రామీణ మహిళలకు బస్ డ్రైవర్, కండక్టర్ తెలపడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. పలు చోట్ల వారిని సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ నాగల్ గావ్ అనీల్, జుక్కల్ అనీల్, ఉప సర్పంచ్ ఉమాటే ప్రకాష్ ఖండేరావ్, విండో డైరెక్టర్ రాజేందర్ సింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంతోషం వ్యక్తం చేసిన మహిళలు

బిచ్కుంద : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలలకు రాష్ట్రవ్యాప్తంగా శనివారం మధ్యాహ్నం నుండి ఉచితంగా బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించింది. మండల కేంద్రంలో మహిళా ప్రయాణికులతో బస్సులు కిక్కిరిసి పోయాయి. ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో రోజు ఇతర ప్రాంతాలకు వెళ్లి కూలీ పని చేసుకునే మహిళా కూలీలు, ఉద్యోగినిలు, అంగట్లో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే మహిళలు, రోజు బస్సులో ప్రయాణిస్తున్న మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బస్సుల సంఖ్య పెంచాలని ప్రతి గ్రామానికి బస్సులు వెళ్లే విధంగా సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు విన్నవించారు. ప్రభుత్వం ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సులో మహిళలకు, చిన్న పిల్లలకు, ట్రాన్స్ జెండర్ లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో మహిళలు బస్సులో ప్రయాణం చేయడానికి మొగ్గు చూపారు. దీంతో ఆటోలో ఎక్కే ప్రయాణికుల సంఖ్య చాలా వరకు తగ్గి పోయింది. మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

అనుమానంగా ఉండేది

సైదాబీ గృహిణి. కామారెడ్డి



బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 10 లక్షల ఆరోగ్యశ్రీ వర్తింప చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వారు చెప్తే మేము నమ్మలేదు. కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికార చేపట్టగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుండడం, అందులో మొదటగా మహాలక్ష్మి పథకము, చేయూత పథకమును ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు.

అన్నమాట నిలబెట్టుకున్నారు

సరిత గృహిణి-ఎల్లారెడ్డి (కామారెడ్డి)



కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తూ, ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కింద పది లక్షల ఇవ్వడం వాటిని శనివారం ప్రారంభించడం ఆనందంగా ఉంది. మహిళల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మాకు అన్ని విధాలుగా సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నాము.

సంతోషంగా ఉంది

చంద్రబాయి-మద్నూర్. (బిచ్కుంద)



మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణించే సౌకర్యం కల్పించినందుకు సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యావాదాలు.ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా బస్సుల సంఖ్య పెంచాలి



జుక్కల్‌లో కేక్ కట్ చేసి సంబురాలు



బిచ్కుందలో మహిళల ఆధార్‌కార్డు పరిశీలిస్తున్న కండక్టర్



కామారెడ్డిలో ప్రయాణిస్తున్న థర్డ్‌జెండర్‌లు



నిజామాబాద్‌లో టికెట్‌లు ఇస్తున్న కలెక్టర్

శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తా..

- అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం పూర్తి
- బీజేపీ ఎమ్మెల్యేలు మినహా.. మిగతా ఎమ్మెల్యేల ప్రమాణం

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్



వేముల ప్రశాంత్‌రెడ్డి

'... అను నేను.. శాసనసభ సభ్యునిగా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని భారతదేశ సార్వభౌమాధి కారాన్ని సమగ్రతను కాపాడుతానని.. నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను..

అనే నేను.. సభ నియమాలకు కట్టుబడి ఉంటానని వాటిని అనుసరిస్తానని సభ మర్యాదలను పాటిస్తానని, సాంప్రదాయాలను గౌరవిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను..' ఎన్నికైన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రమాణం చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9 మంది ఎమ్మెల్యేలు ఉండగా.. బీజేపీ ఎమ్మెల్యేలు మినహా.. మిగతా ఆరుగురు ఎమ్మెల్యేలు ప్రొటెం స్పీకర్ సమక్షంలో ప్రమాణం చేశారు. అయితే ప్రొటెం స్పీకర్‌గా అసదుద్దీన్ ఓవైసీని నియమించడాన్ని బీజేపీ వ్యతిరేకించగా.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారానికి దూరంగా ఉన్నారు. దీంతో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారయణ గుప్తతో పాటు ఆర్మూర్ పైడి రాకేశ్‌రెడ్డి, కామారెడ్డి వెంకటరమాణారెడ్డి ప్రమాణం చేయలేరు. రెగ్యూలర్ స్పీకర్‌ను ఎన్నుకున్న తర్వాత ప్రమాణస్వీకారం చేస్తామని బీజేపీ ఎమ్మెల్యేలు ప్రటించినట్టు సమాచారం. అయితే నిజామాబాద్ రూరల్ నుంచి భూపతిరెడ్డి, బోధన్ నుంచి సుదర్శన్‌రెడ్డి, ఎల్లారెడ్డి నుంచి మదన్‌మోహన్‌రావు, జుక్కల్ లక్ష్మికాంతారావ్, బాన్సువాడ నుంచి పోచారం, బాల్కొండ నుంచి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు.

అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం

లింగంపేట్ : ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన కలకుంట్ల మదన్ మోహన్ రావు శనివారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన మోహన్ రావును ప్రమాణ స్వీకారం చేయించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా మొదటి తొలిసారిగా ప్రమాణ స్వీకారం చేశారు.

చదువుతోనే మహిళలకు గౌరవం

సమయాన్ని వృథా చేయొద్దు : కామారెడ్డి ఆర్టీవో వాణి

నవతెలంగాణ-కామారెడ్డి



మాట్లాడుతున్న ఆర్డీవో వాణి

మహిళలు చదువుకుంటేనే సమాజంలో గౌరవం లభిస్తుందని కామారెడ్డి ఆర్టీవో వాణి అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో సఖి సెంటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీలపై హింసా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమయాన్ని ముచ్చట్లతో వృథా చేయొద్దని అన్నారు. మగవారితో మనం సమానంగా పనిచేసినప్పుడే అభివృద్ధి జరుగుతుందని అలా జరిగితే ప్రపంచంలో భారతదేశం ముందంజలో ఉంటుందన్నారు. మనకు అన్ని తెలుసు అనుకోకుండా ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకుంటే మేధాశక్తి పెరుగుతుందన్నారు. ముఖ్యంగా మహిళలు అనగానే ముచ్చట్లకు, టీవీ, ఫోన్లకు పరిమితం అవతారని ప్రచారంలో ఉందన, అవి చూడడం వల్ల లాభం లేదన్నారు. ఇంట్లో పెద్దలే అలా చూస్తుంటే పిల్లలకు ఏం చెప్తామని, పెద్దలు ఏది చేస్తారో పిల్లలు అదే చేస్తారని అన్నారు. చదువుకొని మానివేసిన మహిళలు ఇప్పటికైనా ఓపెన్ టెన్త్, ఇంటర్, డిగ్రీలలో పరీక్షలు రాసి పట్టాలు పొందవచ్చు అన్నారు. చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్న మహిళలు ప్రమోషన్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. మనం భవిష్యత్తు గురించి ఆలోచించినప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలుగుతామని ఆమె మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ కోఆర్డినేటర్ భారతి సిబ్బంది తదితరులున్నారు.

ఇంట్లోనే పోస్టుకార్డులు

- ఆరునెలలుగా పంపిణీ చేయని పోస్ట్‌మెన్
- విస్తుపోయిన అధికారులు



ఆరునెలలగా పంపిణీ చేయకుండా ఉంచిన పోస్టుకార్డులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ పోస్ట్ ఆఫీస్‌లో పోస్ట్ మేన్‌లు ఉత్తరాలను పంపిణీ చేయడం లేదని అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోస్టల్ ఆఫీస్ అధికారికి పలువురు ఫిర్యాదు చేయడంతో పోస్ట్‌మాన్ ఇంటికి వెళ్లి ఉత్తరాలు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. పోస్ట్‌మేన్ ఇంటి వద్ద సుమారు 11 సంచులలో ఉత్తరాలు లభ్యమైయ్యాయి. వాటిని సుభాష్ నగర్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయానికి తీసుకొచ్చి, ఎన్ని రోజులు నుంచి పంపిణీ చేయలేదని ఆరా తీశారు. అందులో సుమారు 6 నెలల నుండి ఉత్తరాలను పంపిణీ చేయకుండా అలాగే అట్టిపెట్టుకున్నట్టు సమాచారం. ఏటీఎం కార్డులు, చెక్ బుక్‌లు, అపాయింట్మెంట్ ఆర్డర్లు, ఇతరత్రా సమాచారానికి సంబంధించిన ఉత్తరాలు దర్శనమిచ్చాయి. అందులోనూ స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్ట్ వంటి ఉత్తరాలు ఎన్నో ఉన్నాయి. ఏవి కూడా పంపిణీ చేయకుండా అట్టిపెట్టుకోవడం గమనార్హం.

కాగా సమాచారం అందుకున్న మీడియా వారు.. పోస్ట్‌ఆఫీస్‌కు వెళ్లగా.. మీడియా ప్రతినిధులను అధికారులు అడ్డుకున్నారు. పోస్ట్‌ఆఫీస్‌కు రావొద్దని, ఫొటోలో తీయొద్దని పోస్టల్ అసిస్టెంట్ 100కు డయల్ చేసి ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసు సిబ్బంది పోస్ట్ ఆఫీస్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత ఫోటోలు తీసుకోవడానికి అనుమతిని ఇచ్చారు. ఇటువంటి తప్పుడు పనులకు పాల్పడుతూ కూడా పోస్ట్ మాన్‌లకు సహకరిస్తున్న పోస్టల్ అసిస్టెంట్ పైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఇంతే కాకుండా ఈ పోస్ట్ ఆఫీస్‌లో పోస్ట్ మాన్ ఉత్తరాలు పంపిణీ చేయకుండా, వారికి తెలిసిన వారిని పోస్ట్ అండ్ డిపార్ట్మెంట్ కు సంబంధం లేని వారిని పోస్ట్ మాన్‌లాగా పెట్టుకొని ఉత్తరాలు పంపిణీ చేయిస్తున్నట్టు సమాచారం.

పేదలకు ఫ్రీగా కార్పొరేట్ వైద్యం

- రాజీవ్ ఆరోగ్య శ్రీ చేయూత
- పథకం ప్రారంభోత్సవంలో కలెక్టర్‌లు

నవతెలంగాణ-కామారెడ్డి/కంఠేశ్వర్





నిజామాబాద్‌లో ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్.. కామారెడ్డిలో ప్రారంభించి పోస్టర్ ఆవిష్కరణ

మహాలక్ష్మి పథకమును మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, చేయూత పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ చేయూత పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేయూత ద్వారా రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సాయం రూ.10 లక్షలకు పెంచిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నిజామాబాద్ జిల్లా ఆస్పత్రిలో రాజీవ్ ఆరోగ్య పథకాన్ని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని ప్రభుత్వం రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచిందని, ప్రతి నిరు పేద కుటుంబానికి సాలీనా పది లక్షల రూపాయల వరకు విలువ చేసే వైద్య సేవలను ఈ పథకం ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి పరిమితి పెంపుతో కూడిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేసేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని అన్నారు.

గూడ్స్ రైలులో సాంకేతిక లోపం..

- గంటపాటు ఎత్తని రైల్వే గేట్
- కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

నవతెలంగాణ-నవీపేట్



రైల్వేగేట్ వేసి ఉండటంతో బారులు తీరిన వాహనదారులు

బాసర నుండి నిజామాబాద్ వెళ్తున్న గూడ్స్ రైలులో సాంకేతిక లోపం ఏర్పడడంతో సుమారు గంటపాటు మూసిన రైల్వే గేట్ ఎత్తకపోవడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వివరాల్లోకి వెళ్తే.. బాసర నుండి నిజామాబాద్ వైపు వెళుతున్న గూడ్స్ రైలు ఫకీరాబాద్ దాటిన తర్వాత దర్యాపూర్ గేట్‌తో పాటు నవీపేట్ మండల కేంద్రంలోని ప్రధాన గేట్ మూసివేశారు. దర్యాపూర్ సమీపంలోకి వచ్చిన రైలు ఇంజన్ లో సాంకేతిక లోపం ఏర్పడడంతో అరగంటకు పైగా అక్కడే నిలిచిపోయింది. రైల్వే గేట్‌కు సిగ్నల్ రాకపోవడంతో మూసిన గేట్ ఎత్తకపోవడంతో గేటుకు ఇరువైపులా కిలోమీటర్ మేరా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు గేట్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అరగంట తర్వాత రైలు వెళ్లిపోవడంతో గేటు ఎత్తారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..
- ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్/సదాశివనగర్

నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి తనను గెలిపించారని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. అసెంబ్లీలో ప్రమాణస్వీకారం కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంగా శనివారం ఉదయం కామారెడ్డిలోని ఆయన నివాసానికి పలువురు నాయకులు, కార్యకర్తలు వెళ్లి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని అందులో శనివారం ఏఐసిసి అధినేత సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా రెండు గ్యారంటీలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీకి పది లక్షలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టినందుకు భారీ మెజార్టీతో గెలిపించినందుకు అభివృద్ధి దిశగా నడిపిస్తానని లింగంపేట్ మండలంలో 7వేల ఓట్లు ఆదిత్యం సాధించినందుకు కార్యకర్త కృషి వల్లే సాధ్యమైందన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ నారా గౌడ్ మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ కాసిఫ్, వార్డు సభ్యులు మంద ప్రసాద్, గులాం, మాజీ ఎంపీటీసీ ఎదుల్, పార్టీ సీనియర్ నాయకులు మంజరి ఎల్లమయ్య, దురిశెట్టి అశోక్, ప్రదీప్, రామ గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

సదాశివనగర్ : సదాశివనగర్ మండల కాంగ్రెస్ నాయకులు శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రమాణ స్వీకారానికి వెళ్తుండగా.. సదాశివనగర్ మండలం నుండి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి చైర్మన్ నోము ల రూపేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రవాటి, లింగారె పొన్న దేవేందర్, సింగిల్ విండో డైరెక్టర్ మామిడి సంజీవరెడ్డి, గణేష్ నాయక్, ఏనుగు అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
ఆదివారం | డిసెంబర్ 10, 2023 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థులు


ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయానికి చెందిన మైథిలి, నవశ్రీ, ఆనంది, శ్రీ వర్ష నలుగురు క్రీడాకారులు 42వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ ఖోఖో పోటీలకు నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రంలో నిర్వహించే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారిని భవాని శనివారం తెలిపారు. ఈ పోటీలను ఈ నెల 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను పిఈటి స్రవంతి ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఎమ్మెల్యేను కలిసిన భూ పోరాట సమితి సభ్యులు


ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సభ్యులు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప గ్రామ భూ పోరాట కమిటీ సభ్యులు దేవా శంకర్ తదితరులు ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని కలిశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైనందుకు శనివారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవ శంకర్ మాట్లాడుతూ.. కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని తెలిపారు. తమ భూములు, ఇండ్లు ఎక్కడికి పోవని తాము ఇక్కడే ఉంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు


పూజలు నిర్వహిస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-బోధన్/నవీపేట్

మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆశిస్తూ శనివారం సాలూర మండల కేంద్రంలో స్థానిక హనుమాన్ ఆలయంలో ఎంపీపీ బుద్దె సావిత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో గురువారం రాత్రి కాలు జారి పడడంతో ఎడమ తుంటి భాగంలో గాయమైందని దాంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో ఆయనకు తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స జరిగిందని ఎంపీపీ బుద్దె సావిత్రి తెలిపారు. పేదల సంక్షేమానికి ఎంతో కృషి చేసిన కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమిని కూడా స్వీకరించి ప్రతిపక్షంలో ప్రజల కోసం పోరాటం చేస్తామన్నారు. కేసీఆర్ త్వరగా కోలుకొని ప్రజల పక్షాన పోరాడుతారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నేత బుద్దె రాజేశ్వర్, మండల పార్టీ అధ్యక్షులు నర్సయ్య, మాజీ సొసైటీ చైర్మన్ శివకాంత్ పటేల్, గ్రామ పెద్దలు వెంకట్ పటేల్, వార్డు సభ్యులు డిస్కో సాయిలు, శ్రీరామ్, గంగాధర్, కల్లూర్, జ్యోతి, లక్ష్మణ్, బండే గంగాధర్, పిట్టెల్ సాయిలు, ముట్టెన్ శంకర్, కన్నె రమేష్, బీఆర్ఎస్ నాయకులు రత్నెల్లీ లింగయ్య, గుంతెన్ మల్లేష్, ఇశ్తేపు సాయన్న, యూత్ అధ్యక్షులు వర్ని గంగాధర్, సుభాష్, చంటి, మామిడి రాజు, ఎల్మ శివయ్య, ఆకాష్ గిరి, కందిమల్ నారాయణ, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవీపేట్: మండలంలోని లింగాపూర్ గ్రామంలో సర్పంచ్ బత్తూరు సాయిలు ఆధ్వర్యంలో కేసీఆర్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని స్థానిక హనుమాన్ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తూరు సాయిలు మాట్లాడుతూ.. కేసీఆర్ తుంటి కాలుకు శస్త్ర చికిత్స జరగడంతో తొందరగా కోలుకోవాలని పూజలు చేసినట్టు వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సవిత, బుచ్చన్న, పోశెట్టి, జలంధర్, పోతన్న ప్రభాకర్, రాములు, విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ


పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎన్ఎస్‌యుఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరద భట్టు వేణు రాజ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శనివారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసి కూడా తెలంగాణ విద్యార్థుల ఆత్మ బలిదానాలను తెలంగాణ ప్రజల పోరాటాన్ని చూసి సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రస్తుతం ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అవన్నీ నెరవేరుతాయని చెప్పారు. ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో ఆరు గారంటీలను వంద రోజుల్లో కచ్చితంగా నెరవేర్చి తీరుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నగర అధ్యక్షులు సయ్యద్ అశ్రాఫ్, సాయి కిరణ్, శివ, నిఖిల్ రెడ్డి, నరేందర్ సింగ్, సతీష్, శివ, నీరజ రెడ్డి, నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి:(ఫోటో)

మండలంలోని మంగళ్‌పహాడ్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా మోస్రా మండలం చింతకుంట గ్రామ సమీపంలో గల వృద్ధాశ్రమంలో వృద్ధులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంగళ్‌పహాడ్ ఉపసర్పంచ్ కుంట శ్రీనివాస్, చేపూర్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎడపల్లి మండల యువజన విభాగం అధ్యక్షులు రంజిత్ గౌడ్, బుడ్డ లక్ష్మణ్, భూరెడి జయరాం తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాకు ఎమ్మెల్యే భూపతి రెడ్డి రాక

- విజయోత్సవానికి ఏర్పాట్లు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా జిల్లాకు ఆదివారం వస్తున్న సందర్భంగా ఇందల్‌వాయి మండల కేంద్రంలోని టోల్ ప్లాజా నుండి ఉదయం 11గంటలకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించడానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండలాల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, మోత్కురి నవీన్‌గౌడ్ శనివారం తెలిపారు. నిజామాబాద్ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు భారీసంఖ్యలో ఇందల్‌వాయి టోల్‌ప్లాజా వద్దకు సకాలంలో వచ్చి ఈ విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

గోవర్ధన హారతి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని రామ్ భవన్‌లో జీజీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ గీత నివేదన్ గుజరాతి దంపతులు కార్తీక మాసాన్ని పురస్కరించుకుని అత్యంత వైభవంగా గోవర్ధన హారతి కార్యక్రమాన్ని ఇస్కాన్ ప్రభుజీ రమానంద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు డిజే, దయానంద్ హేమలత దంపతులు, చైర్మన్ పండిత్ వినిత పవన్, కౌన్సిలర్ అల్జపూర్ రేవతి, ఏసుఏసుకే సమాజ్ అధ్యక్షులు, అంతాజీ మధన్ మోహన్, రెడ్డి ప్రకాష్, కార్యదర్శి బరాడ్ గంగామోహన్, ఇస్కాన్ ప్రభుజి అదిపురుష తదితరులు పాల్గొన్నారు.




జక్రాన్‌పల్లిలో: సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


ఏర్గట్ల: సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న నాయకులు

రుణం తీర్చుకున్నాం

- సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు
- కేక్ కట్ చేసి వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కోసం సోనియాగాంధీ చేసిన త్యాగానికి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించి రుణం తీర్చుకున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. జిల్లాలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ 77వ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి సంబురాలు ఘనంగా నిర్వహించారు.

నవీపేట్: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ 77వ జన్మదినాన్ని కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షులు సుధాకర్ రావు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తును త్యాగం చేసిందని అన్నారు. పది సంవత్సరాలు తర్వాత ఆమె త్యాగాన్ని గుర్తించి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. అందులో భాగంగానే సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళలకు ఉచిత బస్సు, 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ రాజేందర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, బాబు, సంజీవ్‌రెడ్డి, చల్లా రవి, భగవాన్, మూస, మల్లేష్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో


బాల్కొండలో...

సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి అక్కడున్న ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కంఠేశ్వర్: సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ భవన్ నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏ లక్ష్యంతో అయితే సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారో ఆ లక్ష్యం నెరవేరే దిశగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. తెలంగాణ వచ్చిన నుంచి దొరల గడీల వున్న తెలంగాణకు స్వాతంత్రం వచ్చిన రోజుగా పరిగణిస్తామని, తెలంగాణ ప్రజల కష్టాలను చూసి, ప్రజల ఆకాంక్షల మేరకు రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వుండాలని కోరారు. కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్‌బిన్ హందాన్, కాంగ్రెస్ కమిటీ నగర అధ్యక్షులు కేశ వేణు, మాజీ మేయర్ సంజయ్, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముప్ప గంగారెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సంతోష్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు


ఎడపల్లిలో...

రాజనరేందర్‌గౌడ్, యస్టి సెల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసా, అర్బన్ అబ్జర్వర్ రామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, చంద్రకళ, మలైకా బేగం, యూత్ కాంగ్రెస్ నాయకులు సుమన్, నగర మహిళా అధ్యక్షురాలు రేవతి, నగర ఎస్సీ అధ్యక్షులు వినయ్, నగర ఎస్టీ అధ్యక్షులు సుభాష్, గన్రాజ్, విజయ్ పాల్ రెడ్డి, రవి, ఎల్లయ్య, సాయిలు, స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: మండలంలోని సాటాపూర్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మోబిన్ ఖాన్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల కిందట సోనియా గాంధీ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక తెలంగాణ ఇచ్చిందని, నేడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు జి.సాయిరెడ్డి, సిహెచ్.రాములు, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎల్ రాజు, మాజీ జిల్లా కార్యదర్శి జావిద్ ఉద్దీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు


రెంజల్: కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

సురేందర్‌గౌడ్, సాయిబాబా గౌడ్, ధనుంజయ, బీసీ సెల్ మండలాధ్యక్షులు గంగా కిషన్, నాయకులు నితీన్, అంజయ్య, హనుమంతరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు చీరడి రవి, సోక్కుల సాయిలు, మోహన్, సాయినాథ్, కురుమే శ్రీనివాస్, సగ్గు వెంకటి, గోజ్జ భూమన్న, సోషల్ మీడియా ఇంచార్జ్ సయ్యద్ సల్మాన్, యువజన నాయకులు కార్తీక్, సిద్ధ సాయిలు, కొల్ల శ్రీకాంత్, శంషుద్దీన్, సద్దాం,


వర్నిలో...

గైని కిరణ్, ఎల్.కృష్ణ, గైని సాయిలు, సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వర్ని: ఉమ్మడి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. రుద్రూర్‌లో సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల నాయకులు పాల్గొన్నారు.

ఎడపల్లి: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బుడ్డ పోశెట్టి సరిదాస్, బంజ కామప్ప, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పలు గ్రామాల్లో సైతం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పోచారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరడి సాయన్న, గోవింద్‌రెడ్డి, నీరడి రవికుమార్, దండెం సాయిలు, తాడేం ప్రదీప్, కోలా విజయ్ చందర్, కాషా వీరస్వామి, కట్ట లక్ష్మన్, వాయు కుమార్, బెజ్జంకి పోశెట్టి, బెజ్జంకి కుమార్, మోరే విశాల్, తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి: మండల కేంద్రంలోని పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మండల కేంద్రంలోని పాత బస్‌స్టాండ్‌లో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం సందర్భంగా మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మనోహర్‌రెడ్డి, చెలిమెల నర్సయ్య, వై.గంగారెడ్డి, గంగరాజ్యం, కమ్మరి గంగాధర్, పుప్పాల సుభాష్, మిట్టపల్లి గంగారెడ్డి, చెలిమెల శ్రీనివాస్, లచ్చల గంగాధర్, అబ్దుల్ హమీద్, ఖలీల్, మచ్చ నారాయణ, బొక్కల బాలయ్య, రమణ, రాకేష్, వై.గంగాధర్, పారుపల్లి నర్సారెడ్డి, కృష్ణ, సుభాష్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, జాన్‌రెడ్డి, బాల నర్సయ్య, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాకారం రవి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయాన్ని సాధించి సోనియా గాంధీకి కాంగ్రెస్ శ్రేణులు బహుమతిగా ఇచ్చారని తెలిపారు.

జక్రాన్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జైడి చిన్నారెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షులు సొప్పురీ వినోద్, మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అభి, మైనారిటీ అధ్యక్షులు అక్బర్, నియమిత్ రైమత్ అలీ, సుధీర్, మనోజ్, ధని, డిష్ రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏర్గట్ల: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వచ్చింది ప్రజాప్రభుత్వమని, ప్రజలకు ఉపయోగపడే ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు పరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, మండలాధ్యక్షులు సోమ దేవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగాప్రసాద్, నాయకులు గడ్డం జీవన్, శివన్నోళ్ళ రాజు, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్(ఆర్మూర్): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి, టౌన్ అధ్యక్షులు మల్లేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు స్వరూప, నాయకులు నరేందర్, భగవాన్ దాస్, మహేందర్, రమణ, మహేందర్, రాజేందర్, పడకండి గంగయ్య, రాజేశ్వర్, హలీం, మజీద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


కంఠేశ్వర్: సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ భవన్‌లో కేక్‌కట్ చేసిన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు


ధర్పల్లి: సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న మండల అధ్యక్షుడు బాలరాజ్,


నవీపేట్‌లో...


సిరికొండలో...

పోర్ట్ పోలియో జడ్జిని కలిసిన న్యాయవాదులు

నవతెలంగాణ-కామారెడ్డి



కామారెడ్డి జిల్లా కోర్టును హైకోర్ట్ పోర్టు పోలియో జడ్జ్ లక్ష్మీనారాయణ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు.. ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు అతిమాముల శ్రీధర్... కోర్టులో గల సమస్యలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, సీనియర్ న్యాయవాదులు రామచంద్ర రెడ్డి, నరేందర్ రెడ్డి, లక్ష్మణరావు, అమృతరావ్, శ్యాం గోపాల్ రావు, మాయ సురేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని భవానిపేట గ్రామంలో శనివారం జిల్లాలో జిల్లా పశు వైద్య సంఘం ఆధ్వర్యంలో గేదలకు ఆవులకు గర్భకోశ వ్యాధి నివారణ వైద్య చికిత్స నిర్వహించినట్టు పశువైద్యాధికారి రవికుమార్ తెలిపారు. 42 గేదలకు, 4 ఆవులకు గర్భకోశ నివారణ చికిత్స చేయించినట్టు తెలిపారు. 32 దూడలకు నట్టల నివారణ వేశామని తెలిపారు. 13 పశువులకు సాధారణ చికిత్సలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుతోటి నరసమ్మ, ప్రకాష్, గోపాలమిత్ర సూపర్వైజర్ కృష్ణ, గోపాలమిత్ర సభ్యులు అజీజ్, రమేష్, మల్లయ్య రైతులు పాల్గొన్నారు.



వైద్య చికిత్స నిర్వహిస్తున్న పశువైద్యాధికారి

'అపార్ట్‌మెంట్' చదువులు

- పలు స్కూళ్లల్లో కానరాని గ్రౌండ్‌లు
- అయినా ఇబ్బడిముబ్బడిగా పర్మిషన్
- నిబంధనలు పాటించకపోయినా పలు కార్పోరేట్ స్కూళ్లకు రెడ్‌కార్పెట్
- విద్యాహక్కు చట్టం పట్టని యాజమాన్యం, అధికారులు



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో వివిధ పాఠశాలల యజమాన్యాలు తమకు విద్యా హక్కు చట్టంతో పనిలేదు అన్నట్లుగా తమ ఇష్టారాజ్యంగా విద్యాసంస్థలను నిర్వహిస్తున్నా.. పట్టించుకునే వారు కరువైయ్యారు. స్కూల్ ఏర్పాటు విషయంలో కీలకంగా ఉండాల్సిన గ్రౌండ్ లేకున్నా.. పర్మిషన్‌లు మాత్రం యథేచ్ఛగా వస్తున్నట్టు విద్యార్థి సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. విద్యార్థి సంఘాల నాయకులు పలుమార్లు సూచించినా, అధికారులకు ఫిర్యాదు చేసినా మార్పు రావడం లేదు. పాఠశాలలను ఏర్పాటు చేసుకునే సమయంలోనే విద్యా హక్కు చట్టం పరిధికి లోబడి అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాతనే పాఠశాల అనుమతి ఇవ్వాల్సి ఉన్నా.. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో యథేచ్ఛగా అనుమతులు వస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 182 ప్రయివేటు స్కూళ్లు ఉన్నాయి. వీటిల్లో సుమారు 40 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడలు కూడా అవసరం అని తెలిసినా ఆయా విద్యా సంస్థల యజమాన్యాలు క్రీడాస్థలాలు ఏర్పాటు చేయకుండానే పాఠశాల నిర్వహిస్తూ విద్యార్థులను క్రీడలకు దూరం చేస్తున్నాయి. మరికొద్ది సంవత్సరాలు పోతే క్రీడలు అంటే ఏమిటి అనే స్థాయికి విద్యార్థులు వస్తారనేది విద్యార్థి సంఘాల భావన. కార్పొరేట్ విద్యాసంస్థలను అపార్ట్మెంట్లలో సైతం నిర్వహిస్తూ విద్యార్థులను చదువుకే పరిమితం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 182 ప్రయివేటు స్కూళ్ల ఉంటే.. వాటిల్లో సుమారు 30 పాఠశాలలకే గ్రౌండ్ ఉన్నట్టు సమాచారం.

విద్యార్థులకు సాయంత్రం లేదా ఉదయం ఆటలు ఆడిపిస్తే శరీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని పలువురు మేధావులు పేర్కొంటున్నప్పటికీ విద్యాసంస్థల యాజమాన్యాలు మాత్రం డబ్బు సంపాదన ధ్యేయంగా పెట్టుకొని దీనికి విలువ ఇవ్వకుండా కేవలం విద్యపైనే దృష్టి సారిస్తూ విద్యార్థులను ఆటలకు దూరం చేస్తున్నారు.

నేటి సమాజంలో తమ పిల్లలు స్కూల్ ఫస్ట్, జిల్లా ఫస్ట్, స్టేట్ ఫస్ట్ అంటూ గొప్పలు చెప్పుకోవడానికి ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు వారికి చదువు తప్ప మరో ధ్యాస లేకుండా చేస్తున్నారు. పిల్లలకు చదువుతోపాటు ఆటలు కూడా అవసరమనే విషయాన్ని తల్లిదండ్రులు సైతం మర్చిపోతూ పిల్లలకు ఆటలను దూరం చేస్తున్నారు. పిల్లలు చదువుతోపాటు ఆటలు ఆడినప్పుడే వారు మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉంటారు.

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గౌతమ్ మోడల్ స్కూల్ అపార్ట్‌మెంట్‌లో నిర్వహిస్తుండగా, బ్రిలియంట్ పాఠశాలను రామారెడ్డి రోడ్‌లోని ఖాళీ స్థలం ఉన్న ఏరియాలో భవనంలో నిర్వహిస్తున్నారు. ఆ పాఠశాల భవనం చుట్టూ కాలి స్థలమున్న అందులో ఆటస్థలం ఏర్పాటు చేయక పిల్లలకు ఆటలు ఆడించడం లేదు. పిల్లల కేవలం చదువుకే పరిమితం అయిపోతున్నారు. ఇతర విషయాలపై దృష్టి పెట్టకపోవడంతో బావిలోని కప్పల్లాగా విద్యార్థులు తయారవుతున్నారు.

ఆ పాఠశాల ఐటెక్కా, ఆదర్శ విద్యాలయం

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏరియాలో కొనసాగుతున్న పాఠశాల హైటెక్ ఆదర్శ విద్యాలయమా అనేది ప్రశ్నార్థ కరంగా మారింది. 17 వార్డ్ అశోక్ నగర్ లో పాఠశాలను ప్రారంభించిన సమయంలో హైటెక్ అని ఆ తర్వాత దానిని ఆదర్శ విద్యాలయంగా మార్చారు. ఆదర్శ విద్యాలయం రామాలయం వీధిలో ఉండేది. దాన్ని ఇక్కడికి ఏ విధంగా తీసుకువచ్చారు, మార్చిడి ఏ విధంగా జరిగింది అనే విషయాలను ఇప్పటికీ తేల్చలేని సమస్యలానే ఉంది.

మండల విద్యాశాఖ అధికారి ఎప్పుడు తనిఖీల్లోనే ఉంటారు

మండల శాఖ విద్యాధికారి ఎప్పుడు మండల విద్యాధికారి కార్యాలయానికి వెళ్లిన తనిఖీల్లోనే ఉన్నారనే సమాధానం తప్ప ఆఫీసులో మాత్రం కానరారని ఆరోపణలున్నాయి. ఎప్పుడు పాఠశాలలో తనిఖీలు చేస్తున్న ఆ విద్యాధికారి ఈ పాఠశాలల తీరు వారికి కనిపించడం లేదా అని విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి కనీస నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

పాఠశాల నియమావళిని పాటించాలి

పాఠశాలలను ఏర్పాటు చేసుకునే సమయంలోనే విద్యా హక్కు చట్టం పరిధికి లోబడి అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాతనే పాఠశాల అనుమతికి దరఖాస్తు చేసుకోవాలి. ఇక్కడ రాజకీయ నాయకుల అండతో అవి ఎలాంటివి లేకుండానే పాఠశాలకు దరఖాస్తు చేసుకోవడం పర్మిషన్ తీసుకోవడం పాఠశాలలను కొనసాగించడం జరుగుతుంది. దీనివల్ల విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది. విద్యాశాఖ అధికారులు మాత్రం దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. విద్యాశాఖ అధికారులు చూచిచూడనట్లు వ్యవహరించడంతో ఈ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు తమఇష్టా రీతిగా పాఠశాల నిర్వహిస్తున్నారు.

పట్టించుకోవట్లే



కామారెడ్డి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్న కనీస నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలపై బీడీఎస్ విద్యార్థి సంఘంగా ఎన్నోసార్లు కామారెడ్డి జిల్లాలోని ఎంఈఓ లకు, కామారెడ్డి జిల్లా డిఈఓ రాజుకు సమాచారం ఇచ్చిన స్పందించలేదు. పాఠశాలలో కొనసాగిస్తున్న తీరు విషయాన్ని ఎంఈఓ ఎల్లాయ్య దృష్టికి తీసుకెళ్ళినా ఆయన స్పందించలేదు. ఇప్పటికైన తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బిడిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.

వడ్ల సాయికృష్ణ, బిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు

అధికారుల పర్యవేక్షణ లేదు



జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంగిస్తున్నాయి. గవర్నింగ్ బాడీ లేకుండానే నిబంధనలను పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. చాలా పాఠశాలలకు ఆటస్థలం లేకుండానే, ఆటస్థలం ఉన్నట్లుగా తప్పుడు పత్రాలను సృష్టించి ఫీజులు వసూలు చేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ ప్రైవేట్ యజమాన్యాలకు వత్తాసు పలుకుతూ విద్యను వ్యాపారం చేస్తున్నరు. జేఈఈ, ఐఐటీ తదితర పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేస్తున్నారు.

వియం విఠల్. బివిఎం రాష్ట్ర కార్యదర్శి

నిబంధనలు పాటించని స్కూళ్లను సీజ్ చేయాలి



విద్యార్థులకు మానసికొల్లాసాన్ని, శరీర ధృడత్వానికి తోడ్పడె ఆటలు ఆడే స్థలాన్ని లేకుండా పాఠశాలలు నడుపుతున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. తనిఖీలు చేపట్టి.. నిబంధనలు పాటించని స్కూళ్లను సీజ్ చేయాలి. వచ్చే ఏడాది పర్మిషన్ ఇవ్వొద్దు. ప్రతి ప్రవేట్ పాఠశాలలో పిఈటిలున్న నామ మాత్రంగానే ఆటలు ఆడిపిస్తూ విద్యార్థులను ఆటలకు దూరం చేస్తున్నారు.

అరుణ్. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు

ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-భిక్కనూర్



ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని బస్వాపూర్ గ్రామంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ప్రశాంత్ (29) గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. కడుపునొప్పి బాధ ఎక్కువై జీవితంపై విరక్తి చెంది తీవ్ర మనస్తాపంతో శుక్రవారం అర్ధరాత్రి ఇంటిలో చీరతో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు.

గెలిచినా, ఓడినా ప్రజల్లోనే

- మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

గెలిచినా ఓడినా ఎప్పుడు ప్రజాలతోనే ఉంటా అని మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్ మాట్లాడుతూ ఓటమికి తానే బాధ్యత వహిస్తున్నాని ఎవరిని నిందిచటం లేదని అన్నారు. ప్రజలకు, కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటాను అని అన్నారు. ప్రజా తీర్పు ను గౌరవిస్తామని తెలిపారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటా అని అన్నారు. ఓటమికి కృంగి పోకుండా పార్టీ కోసం మరింత కష్టపడతానని, తనకు ఎన్నికల్లో కష్టపడ్డ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ కార్యకర్తలు కష్టపడి తమ సత్తా చాటాలని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్తకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు అధిములం సతీష్,జడ్పీటీసీ ఉష గౌడ్, కౌన్సిలర్లు ఆయాగ్రాముల సర్పంచ్లు,బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇక ప్రజారంజక పాలన ప్రారంభం

- కాంగ్రెస్ నాయకుల పునరుద్ఘాటన
- ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రామారెడ్డి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే, ప్రజా రంజక పాలన ప్రారంభమైందని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. రామారెడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. మహిళకు ఉచిత బస్సు సౌకర్యాన్ని, 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకాలను ప్రారంభించినందుకు, సోనియాగాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం మండల కేంద్రంలో మహిళల ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించి, స్వీట్లు పంపిణీ చేశారు. మహిళలు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్నారం, స్కూల్ తాండ, బట్టు తండాల్లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, ఎండి సల్మాన్, రెడ్డి నాయక్, లచ్చిరాం, వడ్ల లక్ష్మణ్, చింతకుంట కిషన్, కుమ్మరి శంకర్, గొల్లపల్లి కిషన్ యాదవ్, బి పేట నర్సింలు, దుంపల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి : బీబీపేట మండలం మాందాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సోనియా నాయకత్వంలో జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు చింతకుంట రాకేష్‌రెడ్డి, రోడ్డ రాజు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నర్సింలు, బాబుతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నిండునూరేళ్లు జీవించాలి

మద్నూర్: ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ ప్రజల ఆశీర్వాదాలతో నిండు నూరేళ్లు జీవించి తెలంగాణ అభివృద్ధికి సోనియా గాంధీ ఆశీస్సులు ఎల్లవేళల అందించాలని కాంగ్రెస్ పార్టీ మద్నూర్ మండల యువ నాయకులు రామ్ పటేల్ అన్నారు. ఆమె జన్మదిన వేడుకలు మద్నూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు విట్టల్ గురూజీ, సంతోష పటేల్, సంజు హనుమాన్లు, స్వామి. కొండ గంగాధర్. కొండ రాజు. కృష్ణ గౌడ్. గడ్డం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగం పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోందని, మహిళలు, పిల్లలే లక్ష్యంగా పలువురు మోసగాళ్లు సైబర్ నేరాలకు పాల్పడుతూ వివిధ రకాల వేధింపులకు గురిచేస్తున్నారని ఎస్ఐ కోనారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద పోలీసు కళాబృందం ఎస్సై కోన రెడ్డి పోలీస్ సిబ్బంది కలిసి మండల, పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై శనివరం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ఎన్నో రకాల యాప్‌ల ద్వారా వివిధ షాపింగ్‌లు, ఉద్యోగాలు, లావాదేవీలు తదితర అవసరాల నిమిత్తం విరివిగా ఆన్ లైన్ సేవలను వినయోగిస్తున్నట్టు తెలిపారు. దీన్ని ఆసరా చేసుకొని సైబర్ నేర స్థులు లోన్లు ఇస్తామని, తక్కువ ధరకు వస్తువులు, వాహనాలు ఇస్తామని చెప్పి డేటా సేకరించి బ్యాంకుల్లో ఉన్న నగదును కాజేసి తిరిగి వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ నేరాల బారిన పడకుండా పోలీస్ శాఖ సైబర్ కమిషన్, ఉమెన్ సేఫ్టీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్యా వ్యవస్థల్లో ఆన్‌లైన్ భద్రత కల్పించడంతో పాటు సైబర్ నేరాలను నియంత్రించేందుకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సైబర్ నేరాలు నియంత్రించడంలో ఉపాధ్యాయులు తమవంతు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కోనారెడ్డి కామారెడ్డి జిల్లా కళాబృందం పోలీస్ స్టేషన్ సిబ్బంది, కానిస్టేబుల్ సాయి హెూంగార్డులు అంజి, సంజీవరెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం


వైద్య శిబిరంలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి
ఇందల్‌వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ అవరణలో ఇందల్‌వాయి మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఆసుపత్రి అధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ డీ కొండ అనుదీప్ రోగులను పరీక్షించారు. షుగర్, బిపి, థైరాయిడ్, టైఫా యిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరం, దగ్గు, దమ్ము, ఒళ్ళు నొప్పులు, వాంతులు, విరేచనాలు మొదలగు వ్యాధులకు 200 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నోముల విజయలక్ష్మి లక్ష్మారెడ్డి, డాక్టర్ అనుదీప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రగతి భవన్‌ను ప్రజాభవనంగా పేరు మార్చడాన్ని స్వాగతిస్తున్నాం

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వర్

నవతెలంగాణ-కంఠేశ్వర్
ప్రగతిభవన్‌ను సామాజిక సంఘసంస్కర్త బీసీల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌గా పేరు మార్చడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మాయవార్ రాజేశ్వర్ ధన్యవాదాలు తెలిపారు.

ఉచిత బస్సు ప్రయాణం బాగుంది

- హర్షం వ్యక్తం చేసిన మహిళలు
- మహాలక్ష్మి పథకం ప్రారంభం
- పలుచోట్ల కాంగ్రెస్ నాయకుల సంబురాలు

నవతెలంగాణ-విలేకరుల బృందం
తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని శనివారం నుంచి ప్రారంభించింది. అందులో భాగంగా మహిళలు, విద్యార్థినీలు బస్సుల్లో ప్రయాణించి.. ఉచిత ప్రయాణం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉచిత బస్సు ప్రయాణం బాగుందని వివరించారు.

బోధన్ బస్టాండ్ వద్ద మహిళల సందడి
బోధన్: మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించడంతో వివిధ ప్రాంతాలకు వెళ్లడానికి మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. శనివారం సెలవు దినం కావడంతో పలు ప్రాంతాల నుంచి రెసిడెన్షియల్ వసతి గహాలలోని వారి పిల్లల కోసం మహిళలు దూర ప్రాంతాల నుంచి సైతం తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకున్నారు. దాంతో వారికి ఉచిత బస్సు సౌకర్యం ఎంతో ప్రయోజనకరంగా మారింది. శనివారం మధ్యాహ్నం నుండి ఉచిత బస్సు సౌకర్యం బోధన్ బస్టాండ్‌లో మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతి లాంఛనంగా ప్రారంభించారు. అయితే మధ్యాహ్నం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే మహిళలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకున్నారు. దాంతో పురుషుల కంటే మహిళల సందడే కనిపించింది. కండక్టర్లు మహిళలను ఇబ్బందులు పెట్టకుండా గుర్తింపు పత్రాలు అడగకుండా అనుమతించారు. దాంతో వందల మంది ప్రయాణికులు మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం సద్వినియోగం చేసుకున్నారు.


బాల్కొండలో ఆర్టీసీ బస్సులో ఎక్కుతున్న ప్రజలు


మహాలక్ష్మి పథకాలను ప్రారంభిస్తున్న అధికారులు

డిచ్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా వేడుకలు శనివారం ఇందల్‌వాయి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆనంతరం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం అమల్లోకి వచ్చిందనినాయకులు ఇందల్‌వాయి బస్టాండ్‌లో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ కోరట్‌పల్లి అనంద్, మాజీ సాగునీటి సంఘం చైర్మెన్ గట్టు కడారీ, పూజ్యం రవికుమార్, మాజీ సర్పంచ్ సదనాంద్, వసంత్‌రావు, మోతీలాల్ నాయక్ తదితరులున్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబురాలు..
కంఠేశ్వర్: కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించడంతో కాంగ్రెస్ నాయకులు నిజామాబాద్ బస్టాండ్‌లో శనివారం సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ కమిటీ నగర అధ్యక్షులు కేశవేణు మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ ధరలను పెంచి ప్రజలపై అధిక భారం మోపుతున్న సందర్భంగా అది గమనించిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని వివరించారు. సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ మహిళలకు కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమాన్ని ప్రారంభించారని వివరించారు. అదేవిధంగా గతంలో రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో పేద ప్రజల వైద్యం కొరకు ఆరోగ్యశ్రీ ద్వారా రెండు లక్షల రూపాయల వరకు ప్రభుత్వం అందించిందని, ఇప్పుడు ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయలను అందించే ఘనత మళ్ళీ కాంగ్రెస్ పార్టీకి చెందిందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళల పక్షాన, జిల్లా ప్రజల పక్షాన సోనియాగాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్‌బిన్ హందాన్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముప్పగంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, రామకష్ణ, గానరాజ్, శివ, సంతోష్, వినయ్, కేశ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకానికి విశేష స్పందన..
బాల్కొండ: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం శనివారం నుంచి ప్రారంభించింది. ఈ సందర్భంగా మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఆరు గ్యారెంటీ పథకాలపై తొలి సంతకం చేశారు. ఈ మహాలక్ష్మి పథకం పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్‌లలో మహిళలకు, ఆడపిల్లలకు, ట్రాన్స్ జెండర్లకు ఈ పథకం వర్తించనుంది. రెండవ శనివారం రావడంతో వరుసగా రెండు రోజుల సెలవు కలిసి రావడంతో మహిళలు భారీగా ప్రయాణాలు సాగించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల బస్టాండులో వద్ద మహిళ ప్రయాణికులతో కిటకిటలాడాయి. తొలి రోజు కావడంతో మహిళా ప్రయాణికులు ఈ పథకాన్ని భారీగా వినియోగించుకున్నారు.

ఆర్మూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ, అందుబాటులోకి తెచ్చిన మహాలక్ష్మి పథకాలను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్‌రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు గోర్తా రాజేందర్, ఆర్టీసీ డిప్యూటీ ఆర్.ఎం.సరస్వతి, ఏసిపి జగదీష్ చందర్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డిపో, బస్టాండ్‌లో మహాలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారు. మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సుకు పచ్చ జెండా ఊపి పథకాన్ని ప్రారంభించారు. మహిళలు, బాలికలు, విద్యార్థినులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్, మామిడిపల్లి చౌరస్తా మీదుగా బస్టాండ్ వరకు సైతం బస్సులో ప్రయాణం చేశారు. బస్సులోని మహిళలకు ఎలాంటి చార్జీలు లేకుండా జీరో ఫేర్‌తో కూడిన మహాలక్ష్మి టికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఉచిత రవాణా వసతిని అందుబాటులోకి తేవడం పట్ల మహిళలు హర్షాతిరేకాలు వెలిబుచ్చుతూ, ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. ప్రయాణ ప్రాంగణంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలల్లోనే రెండు పథకాలను అమలు చేసిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని ప్రభుత్వం రూ.5 లక్షల నుండి రూ.10లక్షలకు పెంచిందని వివరించారు. అనంతరం సోనియమ్మకు, రాహుల్‌గాంధీకి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సోనియమ్మ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సోనియమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆర్టీసీ సిబ్బంది ఎస్.వి.రెడ్డి, చక్రవర్తి, డ్రైవర్ రెడ్డి, కండక్టర్ రాధా, కాంగ్రెస్ నాయకులు సాయిబాబా గౌడ్, రవి ప్రకాష్, కోలా వెంకటేష్, కొంతం మంజుల మురళి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఇందల్‌వాయి బస్టాప్‌లో...


విద్యార్థినీలకు ఎంతో సౌకర్యం

గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు చదువుకునేందుకు వచ్చే విద్యార్థినులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. మధ్యతరగతి కుటుంబీకులకు ఎంతో ఉపయోగం. పాఠశాలల, కళాశాలల సమయ వేళల్లో బస్సులు నడపాలి.
- మేఘన, విద్యార్థిని

తగ్గెల్లికి బస్సు సౌకర్యం కల్పించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం మంచిదే. అయినా తగ్గెల్లి, ఫతేపూర్ లాంటి మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఈ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పొందలేకపోతున్నాం. బస్సు కోసం మేము మూడు కిలోమీటర్ల దూరం వరకు ఆటోలలో కానీ నడుచుకుంటూ కానీ సాలుర వరకు వెళుతున్నాం. అలాంటప్పుడు మా గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పొందే అవకాశం లేకుంటే ప్రభుత్వ లక్ష్యం ఎలా నెరవేరుతుంది. కావున మా గ్రామానికి ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలి.
- లక్ష్మీ, తగ్గెల్లి సర్పంచ్

ఫ్రీ బస్సు సౌకర్యం బాగుంది

కొత్త గవర్నమెంట్ ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం చాలా బాగుంది. నేను కామారెడ్డి జిల్లా గాంధారి ఎక్స్‌రోడ్ నుండి బోధనకు వచ్చాను. బోధన్‌లో గురుకుల హాస్టల్‌లో మా అబ్బాయి చదువుకుంటాడు. అతడిని చూడటానికి అంత దూరం నుంచి రావాలంటే గతంలో రెండు నుంచి మూడు వందల రూపాయలు చార్జీ అయ్యేది. దాంతో ఆర్థిక భారంతో ఇబ్బందులు పడిన పరిస్థితులు ఉన్నాయి. కానీ ఈ కొత్త ప్రభుత్వం మాలాంటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి ఆదుకోవడం చాలా బాగుంది.
- లత, గాంధారి

సంతోషంగా ఉంది

మాది బాల్కొండ మండలం లక్కోర గ్రామం. బోధన్‌లో గల గురుకుల పాఠశాలలో నా కుమారుడు చదువుకుంటాడు. మా కుమారుడిని చూడడానికి అంత దూరం నుండి వచ్చినప్పుడల్లా కనీసం 400 రూపాయల వరకు ఖర్చయ్యేవి. బస్సు కిరాయి, ఆటో కిరాయికి రెండు, మూడు వందలు ఖర్చు అయ్యేవి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చాలా బాగుంది. దాంతో బోధన్ నుండి మా ఊరికి పోవడానికి నాకు ఫ్రీగా బస్సులో పోయే అవకాశం వచ్చింది. చాలా సంతోషంగా ఉంది.
- సుమలత, లక్కోరా

పట్టణంలో అయ్యప్ప ఆరట్టు ఉత్సవం



నవతెలంగాణ-ఆర్మూర్
పట్టణంలోని అయ్యప్ప స్వాములు శనివారం ఆరట్టు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు గురుస్వాములు, కన్నె, కత్తి, గద స్వాములు పాల్గొన్నారు. సిద్దుల గుట్ట వద్ద గల అయ్యప్ప శ్రీనివాస్ అధ్వర్యంలో అయ్యప్ప ఆలయంలో నిత్యాన్నదానంకు విశేష స్పందన లభిస్తోంది. పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల స్వాములు సైతం అధిక సంఖ్యలో హాజరవుతున్నారు.

మామిడిపల్లి అయ్యప్ప ఆలయంలో నిత్యాన్నదానం..
మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి అయ్యప్ప ఆలయంలో విడిసి ఆధ్వర్యంలో నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పురోహితులు నంబి నరేష్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోన పత్రి కవిత కాశీరాం, మేడిదాల రవి గౌడ్, ఆకుల రాము, ఇట్టెడి నర్సారెడ్డి, వీడీసీ సభ్యులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కమ్మ సంఘం రజతోత్సవాలు ప్రారంభం


ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

నవతెలంగాణ-బోధన్
బోధన్ పట్టణంలో కమ్మ సంఘం స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ సంఘం సభ్యులు శనివారం రజతోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ నేపథ్యంలో శనివారం సంఘం అధ్యక్ష కార్యదర్శులు, సంఘం సభ్యులు బోధన్ సంఘం ఆవరణలోని తులసి చెట్టు వద్ద పూజలు నిర్వహించి కార్తీక వనభోజన కార్యక్రమాలను ప్రారంభించారు. రజతోత్సవాలలో భాగంగా శనివారం ప్రభుత్వ ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు వనజ, శ్రీలత, కరుణశ్రీ, శ్రీలక్ష్మి, సుధారాణి, రవీందర్, భారతి, యోగా శిక్షకురాలు మాధవి తదితరుల సహకారంతో మహిళలకు, పురుషులకు, విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహించారు. స్త్రీలకు రంగవల్లులు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఆదివారం ముగింపు కార్యక్రమంలో బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాలలో బోధన్ కమ్మ సంఘం అధ్యక్షులు పల్లెం పాటి శివ నారాయణ, కార్యదర్శి దావులూరి హరినాథ్ బాబు, కోశాధికారి పల్లంపాటి శ్రీధర్, కార్యవర్గ సభ్యులు న్యాయవాది సిహెచ్ హనుమంతరావు, అప్పారావు, ఆదినారాయణ, అంతయ్య, గాంధీ, రంగారావు, లయన్ సూర్యనారాయణ, భార్గవ్ పాల్గొన్నారు.

రేపు ర్యాలీకి ప్రజలు, కార్యకర్తలు తరలిరావాలి

నవతెలంగాణ-మోపాల్
మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, కార్యకర్తలు, డాక్టర్ భూపతిరెడ్డి అభిమానులు హాజరుకావాలని మోపాల్ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి పిలుపునిచ్చారు. దాదాపు పది సంవత్సరాల తర్వాత పార్టీ అధికారంలోకి వచ్చినందున పెద్దమొత్తంలో హాజరుకావాలని ఆయన ఆకాంక్షించారు.

నేడు రెంజల్‌లో ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-రెంజల్
మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి, ముత్యాలమ్మ వార్షికోత్సవం సందర్భంగా బోనాల పండుగను ఆదివారం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్ తెలిపారు. ఈ పండుగను గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

క్రీడలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపునిస్తాయి

- ఎస్పై కే సుధాకర్

నవతెలంగాణ-రామారెడ్డి
క్రీడలు మనకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపునిస్తాయని, వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్పై కే సుధాకర్ అన్నారు. మండలంలోని ఉప్పల్వాయి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం 9వ రాష్ట్రస్థాయి బాలుర క్రీడల పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన తర్వాత క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో నిజామాబాద్ రీజినల్ కోఆర్డినేటర్ కె అలివేలు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల క్రీడల అధికారి రామ్ లక్ష్మణ్, నోడల్ అధికారి షేక్ సలాం, ప్రిన్సిపల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కొత్తొల్ల గంగారం, రైతుబంధు అధ్యక్షులు నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్రస్థాయి బాలుర క్రీడల పోటీలను ప్రారంభిస్తున్న ఎస్పై సుధాకర్



క్షత్రియ పాఠశాలలో 'మన పండుగలు'

నవతెలంగాణ-ఆర్మూర్
పట్టణంలోని టీచర్స్ కాలనీ క్షత్రియ పాఠశాలలో శనివారం 'మన రాష్ట్రం మన పండుగలు' అనే కార్యక్రమాన్ని స్కూల్ వైస్ చైర్మన్ శ్రీ అల్జాపూర్ లక్ష్మీనారాయణ, గంగాధర్, పరిక్షిత్, అక్షయ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ అల్జాపూర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రపంచంలో గల అన్నీ దేశాల్లో భారతదేశం అతి ప్రాచీనమైనదని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమైనదని వివరించారు. మన దేశంలో 29 రాష్ట్రాలు, 8 కేంద్రం పాలిత ప్రాంతాలున్నాయని, వారి వారి ఆచార వ్యవహారాలు, ఆహార అలవాట్లు, సాంప్రదాయాలు భాష గొప్పదని అన్నారు. పాఠశాల విద్యార్థులు వివిధ దేశాల రాష్ట్రాల వేషధారణతో వారి వారి వంటకాలను ప్రదర్శించారు. విద్యార్థులు చక్కగా సాంస్కృతిక, కార్యక్రమాలు నిర్వహించి పలువురిని ఆకట్టుకున్నారని స్కూల్ ప్రిన్సిపాల్ అనిల్ తెలిపారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ కలిసారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అందరికీ శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యాలయం నుంచి నేరుగా భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. తదనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, గన్‌పార్క్‌లో గల అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాజాసింగ్, పైడి రాకేష్‌రెడ్డి, కాటిపల్లి వెంకటరమణరెడ్డి, పాల్వాయి హరీష్, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పాయల్ శంకర్, రామారావు పటేల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమిందర్‌రెడ్డి పాల్గొన్నారు.


బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బహిష్కరించిన ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-ఆర్మూర్
హైదరాబాద్‌లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులు శనివారం చేయవల్సిన ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని బహిష్కరించారు. ప్రోటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్‌ను ఎన్నుకోవడంతో బీజేపీ ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు. వీరిలో జిల్లాకు చెందిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ గుప్త తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని బోర్గం(కె) గ్రామ శివారులోని చెరువులో గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు ఎస్సై సుదీర్‌రావు శనివారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం నిజామాబాద్ రెండవ డివిజన్ కార్పొరేటర్ మలవత్ రాయసింగ్ ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి చూడగా బోర్గం(కె) గ్రామ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. చనిపోయిన వ్యక్తి లైట్ బ్లూ కలర్ ప్యాంటు, ఎరుపు రంగు గీతలతో కలిగిన షర్టు ధరించి ఉన్నాడు. వయస్సు సుమారు 58 ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. ముఖం గుర్తుపట్టేందుకు లేకుండా ఉంది. కావున మృతుడి బంధువులుంటే మాక్లూర్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. కాగా శవాన్ని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

కాంగ్రెస్.. ప్రజల పార్టీ

- నియోజకవర్గ నాయకులు పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి


నవతెలంగాణ-ఆర్మూర్



కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొద్దుటూరి వినయ్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జీవన్‌రెడ్డి మాల్ వద్ద ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసేటప్పుడు ప్రభుత్వానికి అప్పు ఉండకూడదని, కానీ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆర్టీసీకి 7 కోట్లు బాకీ ఉన్నాడని, కరెంటు డిపార్ట్మెంట్‌కు రెండు కోట్లు బాకీ ఉన్నాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డి ఎక్కడెక్కడ కబ్జాలు చేశాడో అన్నీ బయటకు తీస్తామని వివరించారు. కార్యక్రమంలో నాయకులు గొర్త రాజేందర్, కొంతం మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి భవిష్యత్తుకు బంగారు బాట

- ఎన్.ఎం.ఎస్ స్కాలర్‌షిప్ విద్యార్థులు చదువుకు ఉపయోగం
- నేడు జిల్లాలో ఎన్ఎంఎస్ స్కాలర్‌షిప్ అర్హత పరీక్ష
- పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు



నవతెలంగాణ-బోధన్

విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ అర్హత పరీక్ష ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వంచే స్కాలర్‌షిప్ పొంది ఉన్నత విద్య చదువుకునే అవకాశం ఉంది. పేద విద్యార్థులను ఆదుకోవాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్ర మాలను ప్రవేశపెడుతుంది. అందులో నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ పథకం ఒకటి. ఈ పరీక్షలో పాసైన విద్యార్థికి ఐదు సంవత్సరాలపాటు జాతీయ ఉపకార వేతనా లను అందిస్తుంది. ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొనే అవకాశం ఉంది. వారికి ఇంటర్మీడియట్ చదువు పూర్తయ్యే వరకు ఈ ఉపకార వేతనాన్ని ప్రభుత్వం అందిస్తుంది. ఈ పరీక్షను రెండు దశల్లో నిర్వహిస్తారు. మెంటల్ ఎబిలిటీ పరీక్ష, స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ విభాగంలో ప్రశ్నలు రాయవలసి ఉంటుంది. ఆదివారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 1670 పరీక్షలు రాయడానికి విద్యార్థులు సిద్ధమయ్యారు. ఇప్పటికే ప్రభుత్వం వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకున్నారు.

ఎంపికైన విద్యార్థికి 12000 స్కాలర్ షిప్..

నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల స్కాలర్‌షిప్‌ను అందిస్తుంది. విద్యార్థుల వ్యక్తిగత ఖాతాలో ఈ నిధులు జమచేస్తారు. ఎంపికైన వారు ప్రధానోపాధ్యాయుల ద్వారా బ్యాంకు ఖాతా నెంబర్లను పరిశీలన చేసుకొని సమర్పించాలి. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో 1670 మంది విద్యార్థులు పరీక్ష రాయడానికి దరఖాస్తులు చేసుకున్నారు.

ఈ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. సమీప ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. నిజామాబాద్ జిల్లాలో ఏడు పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఆర్మూర్ మండలంలో మామిడిపల్లి, జియత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామ్‌మందిర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల), ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జెసి) బోధన్, ఆదర్శ హిందీ విద్యాలయ నిజామాబాద్, రవి హైస్కూల్ నిజామాబాద్‌లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ తెలిపారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-ఆర్మూర్

మిగ్‌జాం తుఫాన్ తాకిడితో తెలంగాణ రాష్ట్రంలో నష్టపోయిన అన్ని పంటలకు ఎకరాన రూ.50,000, ప్రాణనష్టానికి కుటుంబానికి రూ.10 లక్షలు, మూగజీవుల నష్టానికి నష్టపరిహారం చెల్లించాలని ఏఐకెఎస్ నాయకులు ప్రభాకర్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గత మూడు, నాలుగు సంవత్సరాలలో ఖరీఫ్, రబీ సీజన్లో అకాల వర్షాలతో నోటికాడికి వచ్చిన పంట బుగ్గిపాలు అయిందని, గత ప్రభుత్వం విధాన లోపం మూలంగా పంటల బీమా పథకం లేక నష్టపోయిందని గుర్తుచేశారు. నష్టపోయిన పంటలకు తాత్కాలిక సాయం కింద పదివేల రూపాయలు చెల్లిస్తానని చెప్పిన మాట కూడా నీళ్ళమూటా అయ్యిందని, ఆ నేపథ్యంలోనే రైతాంగమంతా కెసిఆర్ రైతు వ్యతిరేక ప్రభుత్వానికి మంగళం పాడిందని అన్నారు. మింగ్‌జాం తుఫాన్‌తో ఉమ్మడి ఖమ్మం, వరంగల్‌తో పాటు ఇతర జిల్లాల్లో వేలాది ఎకరాలు కల్లాల్లో వరి ధాన్యం తడిసి మొలకెత్తాయని చెప్పారు. బంగాళాఖాతంలో అతి భీకరంగా తుఫాన్ ప్రమాదం ఉంటుందని నెల రోజుల క్రితమే వాతావరణ శాఖ హెచ్చరించినా అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు పాత రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నష్టం జరిగిందని అన్నారు. నష్టపోయిన అన్ని రకాల పంటలకు ఎకరాన 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబాలకు 10 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, ముగజీవులకు అంచనా కట్టి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్, రంగయ్య, దేవారం తదితరులు పాల్గొన్నారు.

మొరం దందాకు చెక్

- ప్రభుత్వ మారడంతో ఆగిన అక్రమ క్వారీ
- ఇది వరకే రెండుముక్కలయిన గుట్ట
- కేజీఎఫ్‌ను తలపించేలా తవ్వకాలు

నవతెలంగాణ-మాక్లూర్



తవ్వకాలు చేపట్టి.. రెండు ముక్కలుగా గుట్ట

గత కొన్నేళ్లుగా మండలంలో అక్రమ మొరం దందా కొనసాగుతూనే ఉంది. స్థానికులు.. అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా, ఆందోళనలు చేపట్టిన పట్టించుకున్న దాఖలాలు లేవు. రాజకీయ నాయకుల అండదండలుండటంతో అక్రమార్కులు ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా సాగింది. అయితే తాజాగా ప్రభుత్వ మారడంతో అధికారులు చర్యలకు ఉపక్రమించారు. మండలంలోని సింగంపల్లి గ్రామ శివారులో కొనసాగుతున్న అక్రమ మొరం తవ్వకాలను శనివారం అధికారులు అడ్డుకున్నారు. క్వారీని సీజ్ చేసి జేసీబీని స్టేషన్‌కు తరలించారు.

మండలంలోని సింగంపల్లి గ్రామ శివారులోని 512 సర్వే నెంబర్ లో గత కొన్నేళ్లుగా కొంత భూమిని లీజ్‌కు తీసుకొని మొరం దందాకు తెరలేపారు. జిల్లా కేంద్రంలోని వెంచర్లకు, నూతన గృహాలకు సుమారు రూ.2500 నుంచి రూ. 3 వేల వరకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.

గుట్టను రెండుగా చీల్చి..

ఈ భూమిలో గల గుట్టను రెండుగా చీల్చి గుట్ట లోపల నుంచి మొరాన్ని తవ్వి అక్రమంగా తరలిస్తున్నారు. గుట్ట మధ్యలో దారి చేసి గుట్ట లోపల నుంచి మొరాన్ని తీసి జిల్లా కేంద్రానికి తరలిస్తున్నారు. కేజీఎఫ్ సినిమాను తలపించేలా తవ్వకాలు జరుగుతున్నాయి.

రాజకీయ నాయకుల అండదండలతో..

మొరం త్వకలను రాజకీయ నాయకుల అండదండలతో నిర్వహిస్తున్నారు. ఇందులో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సమీప బంధువులున్నట్లు సమాచారం. ఎవ్వరైనా టాస్క్ ఫోర్స్, మైనింగ్ అధికారులు దాడులు నిర్వహించడానికి వస్తున్నారంటే ముందుగానే మొరం మాఫియాకు సమాచారం అందేదని స్థానికులు అంటున్నారు. దీనితో మాఫియా జాగ్రత్త పడేది. అయితే ప్రభుత్వం మారడంతో అధికారులు చర్యలకు ఉపక్రమించారు.

మొరం క్వారీ సీజ్

మండలంలోని సింగంపల్లి గ్రామ శివారులో మొరం అక్రమ రవాణాను క్వారీని అధికారులు శనివారం సీజ్ చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితోపాటు ఘటన స్థలానికి వెళ్లి చూడగా అక్కడ జేసీబీలతో మొరం తవ్వకాలు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా అతను చిన్నాపూర్ సర్పంచ్ భర్త పుప్పాల రంగారెడ్డి దగ్గర డ్రైవర్గా పనిచేస్తున్నాని, గంగారెడ్డికి చెందిన అనుమతి ఉన్న చోటుకు బదులుగా వేరే చోట గంగారెడ్డి చెప్పిన విధంగా మొరాన్ని తీస్తున్నట్టు తెలిపాడు. గుట్టపై గెస్ట్ హౌస్ నిర్మించుకొని, రోడ్డు మాదిరిగా చదును చేసి, అక్కడ నుంచి మొరన్ని అమ్ముతున్నారని తెలిపారు. గతంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇక్కడ బ్లాస్టింగ్ చేసి మొరం తవ్వకాలు చేశారని, ఆ వ్యక్తులు అతనికి తెలియదని తెలిపారని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ప్రొక్లైనర్‌తో చదును చేస్తున్న ప్రొక్ లైనర్‌ని స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చినట్టు తెలిపారు. అలాగే పక్కనే ఉన్నటు వంటి గతంలో ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకానికి ఉపయోగించిన పేలుడు పదార్థాలను కూడా స్వాధీన పరుచుకొని లైసెన్స్ హోల్డర్ కలిగిన శ్రీ వెంకటేశ్వర మినీరాల్ కుద్వానాపూర్ గోదాంలో బాధితులకు అప్పగించినట్టు తెలిపారు. సిఐ సతీష్ కుమార్, ఎస్ఐ సుదీర్ రావు, సిబ్బంది, మైనింగ్ ఏ డి గనుల భుగార్గ శాఖ బి. సత్యనారాయణ, మామిడి పల్లి జీ పి కార్యదర్శి ఎం. అరుణ్, కల్లేడ కార్యదర్శి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

వివాహిత అదృశ్యం

నవతెలంగాణ-సిరికొండ



వివాహిత అదృశ్యమైన ఘటన సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రమేశ్ వివరాల ప్రకారం.. కొండాపూర్ గ్రామానికి చెందిన గోపు లలిత(27) గత నెల 8న తన 6 నెలల బాబుని తీసుకుని ఇంటి నుంచి ఆసుపత్రికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లింది. తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం ఎంత వెతికినా లభించలేదు. భర్త నాగరాజు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించిన నాయకులు

నవతెలంగాణ-విలేకరుల బృందం



కమ్మర్‌పల్లిలో..



బోధన్ : మహారాష్ట్ర ఎంపీని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పిట్లంలో..

భీంగల్ : ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 77వ పుట్టినరోజును మండలంలోని మెండోరా గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షులు బొదిరే స్వామి మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజుల్లోనే మొదటి హామీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సోనియా గాంధీ పుట్టినరోజు పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించినట్టు తెలిపారు. రెండవ హామీ రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ ఆసుపత్రిలో పది లక్షల వరకు ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య సదుపాయం కల్పించనున్నట్టు వివరించారు. ఈ సదుపాయాలను ఉపయోగించుకొని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం భీంగల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు చేపట్టారు. కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేంద్రబాబు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వాక మహేష్, కార్యదర్శి చరణ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోజగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి డిసిసి డెలిగేట్ కుంట రమేష్, మెండోరా సీనియర్ నాయకులు పల్లె శేఖర్, చెప్పాల నారాయణ, రాజేశ్వర్ గౌడ్, భువనగిరి గంగాధర్, పోషన్న సురేష్, చిన్నయ్య, లింబాద్రి, భూమన్న, కుంట భూమన్న, బాలకృష్ణ, రాజేందర్, యువజన నాయకులు నిమ్మల రాజేందర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, గౌరు ప్రశాంత్, మనోహర్, వంశీ, దీపక్, బండ సుమన్, నితీష్, అష్రఫ్ పాల్గొన్నారు.

ముప్కాల్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో ప్రజలకు అరటి పండ్లను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాల్లో మునిగిపోయారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మగ్గిడి ముత్యంరెడ్డి, సీనియర్ జిల్లా నాయకులు చిన్నారెడ్డి, యూత్ అధ్యక్షులు పోల ప్రవీణ్, కిసాన్ ఖేత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, రాజ్‌కుమార్, ఏలేటి విజయ్‌రెడ్డి, సాజిత్, అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని అర్గుల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు గోర్తె రాజేందర్ ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో మూగ, చెవిటి పాఠశాలలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని దక్షిణ ఇండియా మెదక్ అధ్యక్ష మండలంలోని ఆర్మూర్ పాస్టరేట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మూగ చెవిటి విద్యార్థుల పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్ తినిపించి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సదాశివనగర్‌లో..

సదాశివనగర్ : మండలంలోని మర్కల్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ను ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని కొనియాడారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేశారు. కేక్ కట్ చేసి అందరికి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సేవాదల్ అధ్యక్షుడు అధ్యక్షుడు బొంబోతుల లింగాగౌడ్, సర్పంచ్ జూకంటి సంగారెడ్డి, ఉపసర్పంచ్ రాజిరెడ్డి. సిసైటి డైరెక్టర్ బత్తుల రాములు శివలింగం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలో ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకెట రవి ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని కార్యకర్తల సమక్షంలో వేడుకలు నిర్వహించారు. సుంకెట రవి కేక్ కట్ చేసి, మండల ప్రజలు తరపున సోనియాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి పది సంవత్సరాల తరువాత తెలంగాణ ప్రజలు అధికారం అప్పగించి తమ రుణం తీర్చుకున్నారన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి, సోనియా గాంధీకి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుచ్చి మల్లయ్య, నాయకులు నిమ్మ రాజేంద్రప్రసాద్, సుంకెట బుచ్చన్న, సుంకెట శ్రీనివాస్, సల్లూరి గణేష్‌గౌడ్, సింగిరెడ్డి శేఖర్, సాయిగుప్తా, మారయ్య, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను శనివారం సాలురా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మహిళల మాజీ ఎంపీ, సీనియర్ కాంగ్రెస్ నేత భాస్కరరావు పాటిల్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం మాజీ ఎంపీ భాస్కరరావు పాటిల్ మాట్లాడుతూ.. త్యాగశీలి సోనియాగాంధీ మూలంగా తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని అన్నారు. అలాగే భవిష్యత్తులో తెలంగాణ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున కష్టపడి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మందర్నా రవి, సాలురా సురేష్ పటేల్, కేజీ గంగారాం, పల్లె గంగారాం, ఇల్తెపు రమేష్, ఎస్గి శివ పటేల్, యువజన కాంగ్రెస్ నాయకులు, రవీందర్‌రెడ్డి, ఖాజాపూర్ అశోక్, చీల శంకర్, రాహుల లక్ష్మణ్, సర్పంచ్ శ్రీనివాసరావు, సాలురా మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దోమకొండ : దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, జడ్పీటీసీ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీల పథకాలలో భాగంగా ఈరోజు మహా లక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం అమలు చేసినట్టు తెలిపారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో అత్యధిక సీట్లు రాష్ట్రం నుంచి గెలిచి సోనియా గాంధీకి కానుకగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, ఎంపిటిసి శంకర్, నాయకులు రమేష్, సీతారాం ప్రసాద్, నాగారపు రాములు, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ : మండలంలోని ఎమ్మెలే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు.. సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్ లు, విండో డైరెక్టర్‌లు, మాజీ ఎంపిటిసిలు, యువకులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేక్ కట్ చేసిన అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, ప్రభుత్వ హస్టల్‌లో ఉంటున్న విద్యార్థులకు బిస్కట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు లక్షెట్టి సాయులు, దేవిదాస్, వినోద్, యూత్ సభ్యులు, సీనీయర్ నాయకులు అనీల్, రాజు, దావన్న, మెగులాజీ తదితరులు పాల్గొన్నారు.

పిట్లం : సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు , శ్రేయోభిలాషులకు కేక్ , స్వీట్ ఒకరికొకరు పంచి సంబరాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు పండ్లు , బ్రెడ్ ప్యాకెట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగే హన్మాండ్లు , టౌన్ అధ్యక్షులు చిప్ప శివ , కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బొడ్డ రాజు , సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి , వెంకట్ రెడ్డి , మార్గాల దయానంద్ , మైనార్టీ సోదరులు , పార్టీ శ్రేణులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రణయ్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు మాధవరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన 6 గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, ఎంపీటీసీ సాయిబాబా, వీర్ సింగ్, బాబు సింగ్, బన్సీ నాయక్, నాయకులు శ్యామప్ప, మల్లు పటేల్, మాజీ ఎంపిటిసి మొగులగౌడ్, కిష్టారెడ్డి, బస్వరాజ్ దేశాయ్, పండరి, హైమద్, శ్రీనివాస్, అనికేత్, తదితరులు ఉన్నారు.